క్లుప్తంగా

మానవ హక్కులపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



గెలుపొందిన విద్యార్థులతో అధ్యాపకులు

విశాఖ విద్య: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఐఏఎస్ఈ కళాశాలలో మంగళవారం వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఐఏఎస్ఈ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజకుమారి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటి కూరగాయలతో సంపూర్ణ ఆరోగ్యం



విద్యార్థులతో కలిసి కూరగాయల మొక్కలు నాటుతున్న లక్ష్మి తదితరులు

ఎంవీపీకాలనీ: ఇంటి ఆవరణలో సాగుచేసే కూరగాయలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని జీవీఎంసీ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మి తెలిపారు. మంగళవారం ఎంవీపీ కాలనీలోని సమత డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఆమె కూరగాయల మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి ఆధారిత పంటలపై అందరికీ అవగాహన ఉండాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉంటున్న కూరగాయలలో ఎక్కువ శాతం క్రిమి సంహారక మందులు వాడి పండించినవేనని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇంటి ఆవరణంలో కూరగాయలు పండించి వినియోగించుకునే విధంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. పెరటి తోటలు, మిద్దె తోటలు అత్యధికంగా పెంచే విధంగా కృషి జరగాలన్నారు. ఈ దిశగా విద్యార్థులు సమాజంలో అవగాహన పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌క్లైమేట్ కార్యదర్శి రత్నంతో పాటు కళాశాల ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు వీఎంఆర్‌డీఏ సహకారం



పలు అంశాలపై చర్చిస్తున్న ప్రణవ్ గోపాల్, గొండు సీతారాం

బీచ్‌రోడ్డు: బాలల హక్కుల పరిరక్షణకు విశాఖ మెట్రో రీజియన్ అథారిటీ(వీఎంఆర్‌డీఏ)పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని సంస్థ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ అన్నారు. సిరిపురం ఉడా బిల్డింగ్‌లో ఆయనను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం మంగళవారం కలిసి పలు అంశాలపై చర్చించారు. వీఎంఆర్‌డీఏ పార్క్,కైలాసగిరి పార్క్, తెలుగు మ్యూజియం,డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి సెంట్రల్ పార్క్, తొట్లకొండ,తెన్నేటి పార్క్, కురుసుర సబ్ మెరైన్ ప్రాంతంతో పాటు నిత్యం జన సమ్మర్దం ఉండే వివిధ ప్రాంతాల్లో బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,పోక్సో చట్టంతో పాటు వివిధ బాలల చట్టాలపై అవగాహన కలిగించేలా హోర్డింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే చిల్డ్రన్ ఎరీనా థియేటర్‌లో పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు,వారాంతపు సినిమాల ప్రదర్శనకు తిరిగి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.



కూర్చుంటే గాయాలే



పాడైన సిమెంట్ బెంచీ...

బెంఛీ ఇలాగేనా?

విశాఖ బీచ్‌రోడ్డుకు ఎంతో **ప్రత్యేక ఉంది.** సంద్రాన్ని చూస్తూ, చల్లని **గాలులను** ఆస్వాదిస్తూ కాసేపు కూర్చు**కుందామని** నిత్యం అధిక సంఖ్యలో ప**ర్యాటకులు,** నగరవాసులు వస్తుంటారు. **ఇటువంటి** కీలక ప్రాంతాన్ని అధికారు**లు పట్టిం**చుకోవడం లేదు. బీచ్‌రోడ్డు**లో కాసేపు** కూర్చుందామని వచ్చే వారి**కి ఆ భాగ్యం** కరవవుతోంది. ఈ రోడ్డు **పొడవునా విరి**గిన బెంచీలే దర్శనమిస్తున్నా**యి. కొన్ని** బెంచీల నుంచి తుప్పుపట్టిన **ఇనుప** ఊచలు బయటకు వచ్చాయి. మరికొన్ని బెంచీలు ఆకారానికి మాత్రమే మిగిలి ఉన్నాయి. వాటి మీద కూర్చొంటే సేద తీరడం మాట అటుంచి.. ఇనుప ఊచలు, బోల్టులు గుచ్చుకుని గాయాలపాలవడం ఖాయం.

- బీచ్ రోడ్డులో కానరాని సౌకర్యాలు
- శిథిలావస్థలో బెంచీలు
- కూర్చునే వీలులేక పర్యాటకుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

ఏయూక్యాంపస్: ఎగసి పడే అలలను చూస్తూ, చల్లగాలలను ఆస్వాదిస్తూ కాసేపు సమస్యలకు దూరంగా ప్రశాంత వాతావరణంలో సేద తీరేందుకు నిత్యం వేలాది మంది పర్యాటకులు బీచ్‌రోడ్డుకు వస్తారు. కాసేపు కూర్చొని ఆనందంగా గడపాలని భావిస్తారు. అయితే అక్కడ సౌకర్యాలు మాత్రం నానాటికీ తీసికట్టుగా ఉంటున్నాయి. విశాఖ సాగర తీరంలో ప్రముఖమైన విక్టరీ ఎట్ సీ పక్కనే వైఎంసీఏ ఎదురుగా ఉన్న ప్రాంతంలో సిమెంట్ బెంచీల పరిస్థితి దారుణంగా ఉంది. ఇక్కడ కూర్చుంటే సేదతీరడం ఎలా ఉన్నా గాయాలపాలవడం మాత్రం ఖాయంగా కనిపిస్తోంది.

ఆర్కే బీచ్ వరకూ ఇదే పరిస్థితి....

వైఎంసీఏ నుంచి ఆర్కే బీచ్ వరకు వెళ్లే మార్గంలో దాదాపుగా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అన్నిబెంచీలు శిథిలావస్థకు చేరుకున్నాయి. యుద్ధవిమానం మ్యూజియం, అన్నమయ్య విగ్రహం, పోలీస్ మెస్ వద్ద, యోగా విలేజ్ ఎదురుగా ఉన్న బెంచీలలో కొన్ని పాక్షికంగా, మరికొన్ని పూర్తిగా శిథిలమయ్యాయి. రాత్రి వేళ పరధ్యానంగా వీటిపై కూర్చుని పలువురు గాయాలు పాలైన సందర్భాలు కూడా ఉన్నాయి. విశాఖ నగరానికి తలమానికంగా ప్రముఖ పర్యాటక ప్రాంతంగా ఉన్న ఈ బీచ్‌రోడ్డులో కనీస వసతుల కల్పించడంతో పాటు పర్యాటకులు కూర్చుకుని సేద తీరడానికి వీలుగా కొత్త సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.



యుద్ధ విమానం మ్యూజియం వద్ద..



విరిగిన బెంచీపై కూర్చున్న వృద్ధుడు

శిథిలమైన బెంచీలు..

ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఉన్న బెంచీలన్నీ దాదాపుగా శిథిలమయ్యాయి. కొన్ని బెంచీలు కూర్చునే ప్రాంతంలో దెబ్బతినగా, మరికొన్ని బెంచీలకు వెనక ఉండే సపోర్టింగ్ దెబ్బతింది. ఇంకొన్ని రంగులు వెలసి, పెచ్చులు ఊడి, ఇనుప ఊచలు బయటకు వచ్చి ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. ఇక్కడ ఆదమరచి కూర్చుంటే గాయాలపాలవడం తథ్యం.



యోగా విలేజ్ వద్ద విరిగిపోయి ఊచలు కనిపిస్తున్న బెంచీ

కూర్చునే స్థలమేదీ..



కూర్చునే అవకాశం లేక నిల్చున్న యువకుడు

బీచ్ రోడ్డులో నిత్యం వందలాది మంది వాకింగ్ చేస్తుంటారు. అలసిపోయిన వారు కాసేపు సేదతీరుదామంటే అవకాశం లేకుండా పోతోంది. ఈ ప్రాంతంలో పలు చిరుతిళ్లు అమ్మే షాపులు ఉన్నాయి. సాయంత్రం వేళల్లో కుటుంబంతో కలిసి వచ్చేవారు ఇక్కడ కూర్చుని, సముద్రాన్ని చూస్తే సేద తీరడానికి, పక్కనే ఉన్న దుకాణాలలో ఆహారపదార్థాలు కొనుక్కొని కూర్చొని తినడానికి అవకాశం లేకుండా పోతోంది. దీంతో పక్కనే ఉన్న జాలాది, రావిశాస్త్రి విగ్రహాల దిమ్మల చుట్టూ అసౌకర్యంగా కూర్చుంటున్నారు.

ఇసుక యార్డులో ముమ్మరంగా చదును చేసే పనులు



ఇసుకయార్డు

ఆరిలోవ: ముడసర్లోవ ప్రాంతంలో అధికారులు ఎట్టకేలకు కొత్తగా ఏర్పాటు చేసిన ఇసుకయార్డులో చదును చేసే పనులు చేపట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నగర ప్రజలకు **అందుబాటులో** ఉండేవిధంగా ముడసర్లోవ **వద్ద జీవీఎంసీ** డంపింగ్‌యార్డు వెనుక **సుమారు 10 ఎక**రాల విస్తీర్ణంలో ఇసుకయార్డు **ఏర్పాటు చేసిన వి**షయం తెలిసిందే. అదే స్థలం**లో కొంత భాగం** రైల్వేకి కేటాయించిన భూమి**లోఉంది. ముడస**ర్లోవ ప్రాంతంలో విశాలమైన **ఖాళీ స్థలాలు ఉ**న్నప్పటికీ కూటమి ప్రభుత్వం **మాత్రం మొదటి**లో భీమిలిలో ఇసుకయార్డును **ఏర్పాటు చేసింది.** ఇది నగరవాసులకు దూరం **కావడంతో పాటు** ట్రాన్స్‌పోర్టు సమస్య **ఉత్పన్నం కావడం**తో స్థానికులు అసంతృప్తి **వ్యక్తం చేశారు.** నగరవాసులకు అందుబాటులో **ఇసుకయార్డు ఏ**ర్పాటు చేయాలని కలెక్టర్‌కు **విజ్ఞప్తి చేశారు. దీం**తో దిగివచ్చిన అధికారులు రెండు రోజుల క్రితం ముడసర్లోవ ప్రాంతంలో ఇసుకయార్డు ఏర్పాటు చేశారు. ఇక్కడ రిజర్వాయర్ వెనుక నీటి సోలార్ ప్లాంట్ ఎదురుగా జీవీఎంసీకి చెందిన ఖాళీ స్థలంలో దీన్ని ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు శ్రీకాకుళం ప్రాంతం ఇసుక రీచ్‌ల నుంచి సుమారు 200 మెట్రిక్ టన్నుల ఇసుక తీసుకువచ్చి ఇక్కడ డంప్ చేశారు. ఇంకా విక్రయాలు ప్రారంభించలేదు. ఇక్కడ స్థలం ఎత్తుపల్లాలు, గోతులతో ఉండడంతో జేసీబీతో చదును చేయిస్తున్నారు. పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, చిన్నచిన్న చెట్లు తొలగిస్తున్నారు. ఇసుక డంప్ చేసే లారీలు, ఇసుక తీసుకువెళ్లడానికి వినియోగదార్లు తీసుకువెళ్లిన లారీలకు ఇబ్బంది కలగకుండా స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు.

ఆరిలోవ పోలీస్ స్టేషన్ నుంచి ముగ్గురి బదిలీ

ఆరిలోవ: స్థానిక పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఒక ఏఎస్ఐ, ఇద్దరు హెచ్‌సీలకు మంగళవారం బదిలీ అయింది. ఏఎస్ఐ బి.సీహెచ్.నాయుడు, హెచ్‌సీ నీలకంఠంను సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌కు, మరో హెచ్‌సీ డి.కె.వి. స్వామిని పెందుర్తి లా అండ్ ఆర్డర్‌కు బదిలీ చేశారు. భీమిలి పోలీస్ స్టేషన్ లా ఆర్డర్ హెచ్‌సీ జి.సత్యనారాయణను ఆరిలోవకు బదిలీ చేశారు. మరో ఇద్దరు వేరే స్టేషన్ల నుంచి బదిలీపై ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌కు రావాల్సి ఉంది.

వైభవంగా గీతాశోభాయాత్ర



బీచ్‌రోడ్డులో శోభాయాత్రను ప్రారంభిస్తున్న స్వామీజి



గోకుల్ పార్క్‌లో గీతబోధ దృశ్య ఆవిష్కరణ

ఏయూక్యాంపస్: గీతా జయంతిని పురస్కరించుకుని బీచ్‌రోడ్డులో గీతా ప్రచార సమితి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గీతా శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, కోలాటం నడుమ, కృష్ణార్జునుల వేషధారణలతో శోభాయాత్ర సాగింది. భగవన్నామ సంకీర్తనతో బీచ్‌రోడ్డు మార్మోగింది. శోభాయాత్రను రామకృష్ణ మిషన్ స్వామీజి కృష్ణసకానంద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ కృష్ణ పరమాత్ముడు ఈ లోకానికి అందించిన ఉత్తమోత్తమమైన గ్రంథం భగవద్గీత అని చెప్పారు. గీతలో సారాన్ని తెలుసుకుని మన జీవితాలను సార్థకం చేసుకోవాలన్నారు. గీతా జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించిన కమిటీ సభ్యులను ప్రశంసించారు. ఆర్కే బీచ్ వద్ద కాళీమాత ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర గోకుల్ పార్క్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు చావలి విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పి.జగన్‌మోహన్ రావు, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, కార్యదర్శి ఎం.వనజా దేవి, కోశాధికారి జి.వి.ఆర్.ప్రసాద్, జి.లక్ష్మీ నరసింహం, ఎస్.వాసుదేవ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలకవర్గ ఎన్నికలు

మహారాణిపేట: రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నాన్ గెజిటెడ్ ఎంప్లాయీస్ కో–ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌కు బుధవారం ఎన్నికలు జరగనున్నాయి. 890 మంది సభ్యులున్న ఈ సొసైటీ పాలకవర్గ పోస్టులకు 18 మంది పోటీ పడుతున్నారు. రెవెన్యూ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన వారు కూడా ఈ పోటీలో ఉన్నారు. బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. విశాలాక్షినగర్ గీతాంజలి కమ్యూనిటీ హాల్లో పోలింగ్ కోసం సహకార శాఖ అధికారి, ఎన్నికల అధికారి త్రినాథ్ ఏర్పాట్లు చేశారు. మొత్తం 13 మంది డైరెక్టర్లు ఎన్నిక అవుతారు. వీరు అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకుంటారు.

యూపీహెచ్‌సీ, సామాజిక భవనాలు నిర్మించాలి



కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దుర్గారావు

బీచ్‌రోడ్డు: జీవీఎంసీ 28వ వార్డులో యూపీహెచ్‌సీ, సామాజిక భవనాలు నిర్మించాలని వైఎస్సార్‌సీపీ వార్డుఇన్‌చార్జ్ పల్లా దుర్గారావు జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో యూపీహెచ్‌సీని మంజూరు చేశారని, నిర్మాణం పనులు కూడా చేపట్టారని, అయితే స్థలం విషయంలో న్యాయపరమైన సమస్యలు రావడంతో నిలుపుదల చేశారని పేర్కొన్నారు. దీంతో వార్డు ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని తెలిపారు. ఎటువంటి స్థల సమస్య లేకుండా వార్డులోని నెహ్రూనగర్ ప్రాంతంలో నిరుపయోగంగా ఉన్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ స్థలంలో యూపీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే భానోజీనగర్, పీతానివీధి ప్రాంతాల్లో నిర్మించిన రెండు మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయని వాటిని ఎవరూ ఉపయోగించడం లేదని, వాటి స్థానంలో సామాజిక భవనాలు నిర్మించాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారని దుర్గారావు చెప్పారు.

కట్టమంచి ఆలోచనలకు ప్రతిరూపం ఏయూ

- వైస్ ఛాన్సలర్ శశిభూషణరావు
- ఘనంగా కట్టమంచి రామలింగారెడ్డి జయంతి



పరిపాలన భవనం వద్ద కట్టమంచి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న వీసీ తదితరులు



స్నాతకోత్సవ హాల్ వద్ద కట్టమంచి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వీసీ, రిజిస్ట్రార్



కట్టమంచి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆచార్యులు

విశాఖ విద్య: కట్టమంచి రామలింగా రెడ్డి ఆలోచనలకు ప్రతిరూపంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం నిలుస్తుందని వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.శశిభూషణ రావు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగా రెడ్డి జయంతిని మంగళవారం విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రధాన పరిపాలన భవనం వద్ద ఉన్న రామలింగా రెడ్డి విగ్రహానికి ఉపకులపతి ఆచార్య జి.శశిభూషణ రావు, రెక్టార్ ఆచార్య ఎస్.కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అదేవిధంగా స్నాతకోత్సవ మందిరం వద్ద ఉన్న కట్టమంచి రామలింగా రెడ్డి విగ్రహానికి సైతం పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.శశిభూషణ రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఏర్పాటు సమయంలో రామలింగా రెడ్డికి అనేక సవాళ్లు ఎదురయ్యాయని వాటిని ఆయన విజయవంతంగా ఎదుర్కొని ఒక గొప్ప ఆశయసాధకునిగా నిలిచారన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు, ఎం.వి.ఆర్ రాజు, కె.సీతామాణిక్యం, డి.నాగరాజ కుమారి, డాక్టర్ పద్మశ్రీ, అకడమిక్ డీన్ కె.ఈశ్వర్ కుమార్, దూర విద్యా సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, ఆచార్య డి.ఏ నాయుడు, డాక్టర్ మూర్తి, ఆచార్య విశ్వనాథం, ఆచార్య ప్రేమానందం, ఆచార్య పల్లవి ఆచార్య ఏకేఎం పవార్, ఆచార్య అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ విద్య: ఏయూ తెలుగు శాఖ ఆధ్వర్యంలో కట్టమంచి రామలింగారెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు ఈసందర్భంగా రామలింగారెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మట్లాడుతూ విజ్ఞానమే ప్రధానంగా విశ్వవిద్యాలయం నడిపిన ఘనత కట్టమంచి రామలింగారెడ్డికి దక్కుతుందన్నారు. ఆచార్య ఎ.నరసింహారావు, విశ్రాంత అధ్యాపకుడు డి.వి. సూర్య తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ లావణ్య, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ రత్న శేఖర్, డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ సీతారత్నం, డాక్టర్ గిరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ఏయూ లా కాలేజీ ప్రిన్సిపాల్ సీతామాణిక్యం



విద్యార్థులతో కలసి వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్ ఆచార్య సీతామాణిక్యం



మాట్లాడుతున్న నర్సింహారావు

విశాఖ విద్య: మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ఏయూ లా కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య కె.సీతామాణిక్యం అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కాలేజీ సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇటీవల జూనియర్‌సివిల్‌జడ్జిగా ఎంపికైన లా కాలేజీ పూర్వ విద్యార్థిని గీతాభార్గవి పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.సీతామాణిక్యం మాట్లాడుతూ మానవ హక్కుల దినోత్సవాన్ని అంతర్జాతీయ సమాజం ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న జరుపుకొంటుందన్నారు. 1948లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను ఆమోదించిన రోజును గుర్తుచేసుకుందని ఆమె చెప్పారు. కార్యక్రమంలో లా టీచింగ్ సిబ్బంది , పలువురు న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు కృషి చేయాలి

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పూర్వ విద్యార్థులు, పీపుల్స్ లిబరేషన్ వెల్ఫేర్ సొసైటీ, హెచ్‌ఆర్‌డీ, విభాగం, డీడీసీడబ్ల్యూఎస్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జర్నలిజం విభాగంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నరసింహారావు, సోషల్ వర్క్ విభాగాధిపతి ప్రొఫెసర్ హరనాథ్, సోషల్ ఇంక్లూసివ్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుబ్బారావు, డీడీసీడబ్ల్యూఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ పల్లవి,మాట్లాడుతూ హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో డాక్టర్ రవి రత్న ప్రకాష్, డాక్టర్ ఉష, అసిస్టెంట్ ప్రొఫెసర్ టి.సాంబశివరావు, కె.రవికుమార్, బీజే కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో శ్రీకాశ్యప్ విద్యార్థుల ప్రతిభ



దిలీప్ కుమార్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాళ్లు

బీచ్‌రోడ్డు: ఏయూ అంతరకళాశాలల క్రీడా పోటీల్లో శ్రీకాశ్యప్ డిగ్రీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్టు కళాశాల కరెస్పాండెంట్ వర్మ తెలిపారు. డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థి ఎ.శశి భూషణ్ కరాటేలో ప్రథమస్థానం సాధించి, బిలాస్పూర్‌లో జరిగే కరాటే ఆల్ ఇండియా యూనివర్సిటీ– నేషనల్స్‌కు ఎంపికైనట్టు చెప్పారు. ఏయూ కబడ్డీ టీమ్‌లో ప్రాబబుల్‌గా కూడా శశి భూషణ్ ఎంపికయ్యాడని తెలిపారు. మరో విద్యార్థి దిలీప్ కుమార్ బాక్సింగ్‌లో బంగారు పతకం సాధించి గురుకాశీ యూనివర్సిటీ, పంజాబ్‌లో జరిగే నేషనల్స్‌కు ఎంపికైనట్టు చెప్పారు. అరకులో జరిగిన ఏయూ ఇంటర్ కాలేజీ క్రాస్ కంట్రీ పోటీల్లో శ్రీకాశ్యప్ విద్యార్థుల బృందం పాల్గొని మూడవ స్థానం సాధించినట్టు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన స్కూల్ ఫెడరే షన్ గేమ్స్‌లో జూనియర్ కళాశాల విద్యార్థులు టి.శ్రేయస్ వర్మ ఫుట్‌బాల్‌లో, బి.మోహన్ కుమార్ కబడ్డీలో, అభయ్ కరాటే పోటీల్లో పతకాలను సాధించి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా విజేతలను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న, డైరెక్టర్ ఎస్.ఎన్. మూర్తి అభినందించారు.

ముడసర్లోవ పార్కు క్యాంటీన్‌కు మోక్షమెప్పుడో ?



మూతపడిన ముడసర్లోవ పార్కు క్యాంటీన్

ఆరిలోవ: నగరంలోని ముడసర్లోవ పార్కులో క్యాంటీన్‌ను తెరవక పోవడంతో పర్యాటకులు, పిక్నిక్‌కు వచ్చేవారు అవస్థలకు గురవుతున్నారు. కార్తీక మాసంలో ఈ పార్క్‌కు సందర్శకులు తాకిడి ఎక్కువగా ఉంటుంది. కుటుంబాలు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల వారు ఈ పార్కులో పిక్నిక్‌లు జరుపుకొంటారు. మొదట్లో ఇక్కడ ఉన్న క్యాంటీన్ సందర్శకులకు ఎంతో ఉపయోగపడేది. అయితే సుమారు ఏడేళ్లుగా దీన్ని తెరవలేదు. ఈ పార్కును ఏడాది నుంచి జీవీఎంసీ నిర్వహిస్తోంది. గతంలో వేలం వేసి ప్రైవేట్ వ్యక్తులకు ఈ పార్క్ నిర్వహణ బాధ్యతను అప్పగించేవారు. జీవీఎంసీ కంటే ముందు ఆరేళ్ల పాటు నలుగురు ప్రైవేట్ వ్యక్తులు దీన్ని నిర్వహించారు. పార్కుతో పాటు క్యాంటీన్ కూడా వారికి అప్పగించినప్పటికీ దాన్ని తెరవలేదు. అయినా అధికారులు పట్టించుకోలేదు. ప్రస్తుతం జీవీఎంసీ నిర్వహిస్తున్నా ఇక్కడ క్యాంటీన్ మాత్రం తెరుచుకోలేదు. ఇటీవల ఓ ప్రైవేట్ వ్యక్తికి ఇక్కడ పార్కింగ్, క్యాంటీన్ నిర్వహణ బాధ్యత అప్పగించారు. ఆయన కార్తీక మాసంలో పార్కింగ్ నిర్వహణ మాత్రమే చేపట్టి క్యాంటీన్‌ను తెరవకుండా వదిలేశాడు. ఆయనకు సంబంధించిన కొన్ని వస్తువులు ఆ క్యాంటీన్ ఆవరణలో భద్రపరుచుకొన్నాడు. అధికారులు స్పందించిన ఇక్కడ క్యాంటీన్‌ను తెరవాలని సందర్శకులు కోరుతున్నారు.